

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 155 జీలు : 4 వెల: రూ : 2 ఆదివారం, 11 ఆగస్టు 2024

# వయనాడ్‌కు ప్రధాని మోడీ.. బాధితులకు పరామర్శ



**అగ్రనేత** న్యూస్ : కేరళలోని వయనాడ్‌లో ప్రకృతి బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విలయానికి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో మంది తీవ్రం గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 413 మందికిపైగా మృతి చెందగా.. మరో 200 మంది ఆచూకీ గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాన నరేంద్ర మోడీ శనివారం వయనాడ్‌లో పర్యటించనున్నారు. సహాయ, పునరావాస చర్యలను సమీక్షించేందుకు మోడీ పర్యటించనున్నారు శనివారం ఉదయం 11 గంటలకు మోడీ కన్నూర్ చేరుకుంటారు. అక్కడి నుంచి వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో ఏరియల్ సర్వే చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 12:15 గంటలకు కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మోడీ సందర్శిస్తారు. అక్కడ ప్రధానికి రెస్క్యూ ఫోర్స్ చేపట్టిన సహాయక చర్యల గురించి తెలుసుకుంటారు. అలాగే జరుగుతున్న పునరావాస పనులను ప్రధాని పరిశీలిస్తారు. అనంతరం బాధితులు ఆశ్రయం పొందుతున్న సహాయ శిబిరాలు, ఆసుపత్రిని కూడా సందర్శిస్తారు. అక్కడ కొండచరియలు విరిగిపడిన బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని పరామర్శిస్తారు. అధికారులతో సమావేశం వయనాడ్ ప్రకృతి బీభత్సంపై జరిగిన నష్టం, సహాయక చర్యల గురించి ఉన్నతాధికారులతో ప్రధాని మోడీ సమీక్షించనున్నారు. కొనసాగుతున్న సహాయక చర్యలు, ప్రస్తుత పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర అధికారుల బృందం నేతృత్వంలో రక్షణ ఏజెన్సీలకు చెందిన వెయ్యిమందికిపైగా సభ్యులు గురువారం తెల్లవారుజాము నుంచే సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. నది నుండి మృతదేహాలను, శరీరభాగాలను వెలికితీసి ముందుగా వాటిని డీఎన్ఏ పరీక్షకు పంపి, అనంతరం వాటిని గుర్తిస్తారు. అనంతరం మృతదేహాలను ఖననం చేస్తున్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో వందకుపైగా సహాయక శిబిరాలు ఏర్పాటు చేయగా, 10వేలమందికిపైగా బాధితులు వీటిలో ఆశ్రయం పొందుతున్నారు. వీరికి అన్ని రకాల సహాయక చర్యలు అందించాలని కేంద్రం ఇప్పటికే ఆదేశించింది.

## ప్రమాదాలు నివారిద్దాం..



### సురక్షిత సింగరేణిని ఆవిష్కరిద్దాం.. వీడియో కాన్ఫరెన్స్‌లో సంస్థ సీఎండీ బలరామ్

బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని, రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. కార్మికుల రక్షణ కోసం అమలు చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ అందరూ కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంస్థ చరిత్రలోనే తొలిసారిగా ఆయన 11 ఏరియాలోని మొత్తం 40 గనులు, విభాగాల రక్షణ కమిటీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ కమిటీ సభ్యులు, ఇతర రక్షణ సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గతంలో గనుల్లో మేనేజర్ల సమక్షంలో ఈ సమావేశం నిర్వహించే వారు. కానీ స్వయంగా సంస్థ సీఎండీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి నేరుగా సలహాలు సూచనలు స్వీకరించడం ఇదే తొలిసారి కావడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అన్ని రంగాలలో అత్యుత్తమ కంపెనీగా నిలిచినా ప్రమాదాల నివారణలోమాత్రం కొంత వెనకబడటం విచారకరమని, దీనికి కారణం ఎక్కువగా మానవ తప్పిదాలే అని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. ప్రతి పనికి నిర్దేశించిన కొన్ని ఎస్ఓపీ (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) లను సరిగా పట్టించుకోనందువల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వీటిని పాటించాలన్నారు. కార్మికుల రక్షణకు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా సౌకర్యాలు సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. దవాఖానల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తున్నామని ఎన్ బలరామ్ తెలిపారు. రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుతున్నామని హామీ ఇచ్చారు.

సూపర్వైజర్ల, ఇతర ఉద్యోగుల కొరతను తీర్చేందుకు 1800 పోస్టులకు ఇప్పటికే నియామకాల ప్రక్రియ చేపట్టామని, వచ్చే రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. తద్వారా గనుల్లో సూపర్వైజర్ల కొరత

# ‘అవతార్ : ఫైర్ అండ్ యాష్’..

## పార్ట్ 3 అనౌన్స్ చేసిన జేమ్స్ కామెరూన్




టైటానిక్, అవతార్, అవతార్ ది వే ఆఫ్ ది వాటర్ సినిమాలతో బ్లాక్ బస్టర్‌లను అందుకున్నాడు హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఈ మూడు సినిమాలు హాలీవుడ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సునామి సృష్టించాయి. అయితే అవతార్ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు జేమ్స్ కామెరూన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నుంచి అవతార్, అవతార్ ది వే ఆఫ్ ది వాటర్ చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ నుంచి మూడో భాగం రానున్నట్లు ఒక ఈవెంట్‌లో వెల్లడించాడు కామెరూన్.అవతార్ మూడవ భాగం అవతార్- ఫైర్ అండ్ యాష్ అనే పేరుతో రాబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 19 2025న విడుదల చేయనున్నట్లు వెల్లడించాడు. మొదటి భాగంలో గాలి, రెండో భాగంలో నీటిని మూడో భాగంలో నిప్పును ఇలా పంచభూతాల కాన్సెప్ట్‌ను ప్రధాన అంశంగా తీసుకుని సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. వరల్డ్ సినిమా హిస్టరీలో అత్యధిక గ్రాస్ సాధించిన చిత్రాలలో అవతార్ చిత్రాలు టాప్ టెన్‌లో ఉంటాయి. ఇక అవతార్ 2 అయితే ప్రపంచవ్యాప్తంగా 160 భాషల్లో సుమారు 55 వేలకుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. సామ్ వర్తింగ్‌టన్, జోయ్ సాల్డన, కేట్ విన్స్‌లెట్, స్టీఫెన్ లాంగ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల కొత్త నిబంధనలు




రాష్ట్రంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ఉంటుందని మంత్రివర్గ ఉప సంఘం స్పష్టం చేసింది. అయితే అందుకు విధి విధానాలను పరిశీలిస్తున్నట్లు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు నిర్ణయించారు. శనివారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో కొత్త తెల్ల రేషన్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన మంత్రివర్గ ఉప సంఘము సమావేశమై తెల్ల రేషన్ కార్డు మంజూరీపై నిశితంగా చర్చించారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘము సభ్యులు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనరసింహా,రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పౌర సరఫరాల కార్యదర్శి డి.యస్ చౌహాన్, ఆరోగ్య శాఖా కార్యదర్శి చిరిస్తినాజ్ చొంగతి తదితరులు పాల్గొన్నారు. తెల్ల రేషన్ కార్డుకు గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నరకు లోపు ఆదాయం, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు%ొ% అదే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలు మించకుండా ఉండాలన్న ప్రతిపాదన ఉపసంఘము ముందుకు వచ్చిందన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారెవరూ ఈ అవకాశం కోల్పోకుండా ఉండేలా లోతైన అధ్యయనం జరుపుతున్నామన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అధికార, ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులందరి నుండి కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో వారి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు ఉపసంఘము చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తక్షణమే రాజ్యసభ, లోకసభ,శాసనసభ, శాసనమండలి సభ్యులందరికీ లేఖలు రాసి విధి విధినాలలో వారి నుండి సూచనలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ కార్యదర్శి డి.యస్ చౌహాన్ కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అంతే గాకుండా డాక్టర్ ఎన్.సి.సక్సేనా కమిషనర్ గా ఉన్న సక్సేనా కమిటీ సిఫారసులను కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో పరిగణనలోకి తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు స్పెషల్ కమిషనర్ హర్ష మందర్ సభ్యుడిగా ఉన్నారు.అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు దిగువ పేద మధ్యతరగతి ప్రజలకు మంజూరు చేసునున్న తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో అధికారుల బృందం ఇప్పటికే దేశంలోని మిగితా రాష్ట్రాలలో తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో అవలంబిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసినట్లు ఆయన వెల్లడించారు. అయితే అదే సమయంలో అంతర్ రాష్ట్రాల నుండి తెలంగాణకు వలస వచ్చిన వారికి అక్కడ ఇక్కడ రెండు చోట్లా తెల్లకార్డులు ఉన్నట్లు తేలిందని అటువంటి వారికి అక్కడో%ొ% ఇక్కడో అన్న అప్షన్ ఇవ్వాలనే ప్రతిపాదనపై ఉప సంఘము చర్చించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే తడవుగా కొత్త తెల్ల రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇవ్వడంతో పది లక్షల దరఖాస్తులు వచ్చాయా న్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతాపూర్, ఆగస్టు 10 ( అగ్రనేత ): రామాంతపూర్ డివిజన్ సత్యానగర్ కాలనీ లో దత్తత్రేయ ,సాయిబాబా ,ఓంకారేశ్వర ,గణపతి ,నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు ,సూరం శంకర్ ,జహంగీర్ ,బోసాని పవన్,మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,జాన్ ,అనంద్ ,టోనీ, అలయ కమిట్టి సభ్యులు జయలక్ష్మి ఫౌండర్ ,విశ్వానాందాం ప్రెసిడెంట్ ,నరసింహ సెక్రటరి ,చందు జాయింట్ సెక్రటరి ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్వాహకులకు బోనాల చెక్కులు పంపిణీ చేసిన అందచేసిన పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 10( అగ్రనేత ):బోనాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల నిర్వాహకులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని గతంలో ఎన్నడూ కూడా బోనాలకు డబ్బులు రాని ఆలయాల వివరాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయించారు. ఉప్పల్ లో శనివారం పరమేశ్వర్ రెడ్డి ఆలయాల నిర్వాహకులకు చెక్కులను అంద చేశారు. కార్యక్రమంలో ఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ లను పరిష్కరించాలి: ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్





ఉప్పల్, ఆగస్టు 10( అగ్రనేత ): ఈనెల 27వ తేదీ శుక్రవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యోగ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ పాల్గొని ఉప్పల్ రింగ్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ముందు వరుసలో ఉన్న తెలంగాణ అమరుల కుటుంబాలు, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారుల అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డుని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఐక్యంగా రాష్ట్ర ఏర్పాటులో నష్టపోయిన ప్రతి ఉద్యమకారులకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని వెల్లడించారు. ఈనెల 27వ తేదీన నిర్వహించే తెలంగాణ ఆత్మీయ సమ్మేళనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ లను సానుకూలంగా ప్రకటించినట్లయితే రేవంత్ రెడ్డికి కృత ఉద్యమకారుల కృతజ్ఞత సభగా ఉంటుందని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు ఐక్యంగా పోరాడి వారి హక్కులను సాధించుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు, ఫణిందర్ పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



చిలుకానగర్, ఆగస్టు 10 (అగ్రనేత ): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి డివిజన్ లోని పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. డివిజన్లోని బ్రహ్మంగారి ఆలయం నుండి మల్లికార్జున్ నగర్ వరకు, చిల్కానగర్ మర్రిచెట్టు నుండి శివాలయం వైపు సుమారు 54 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ లు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడున్నర సంవత్సరాలలో సుమారు 75 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని, ఆనాటి చిల్కానగర్ కి ఇప్పుడున్న చిల్కానగర్ కి ఎంతో అభివృద్ధి చెందిందని కార్పొరేటర్ బన్నాల గీత , టిఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ ఐక్యంగా ఉండి డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఎటువంటి సమస్య లేకుండా తమ దృష్టికి తీసుకువచ్చి పనులు పూర్తి చేస్తున్నందుకు వారిని అభినందించారు. డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్ ని మరింత అభివృద్ధి చేసే అవకాశం దొరికినందుకు, నా వెంట ఉండి నాకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్న చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో సీవరేజ్ పైప్ లైన్ వేయాల్సిన అవ-



సరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అవన్నీ



కూడా దశలవారీగా పనులు పూర్తి చేస్తానని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు వి. బి. నరసింహ, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సీనియర్ నాయకులు వాస్ ,పిట్టల నరేష్ , చీర్యాల శ్రీనివాస్,మాస శేఖర్, నర్సింగ్ రావు, పండ్ల కిషన్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, గూడూరు రమేష్, అల్లిబిల్లి మహేందర్, యాదగిరి, పోచయ్య, బాలు, షఫీ, హనీఫ్, గౌస్, శంకర్, అశోక్ చారి, జిల్లాల ప్రవీణ్, బాలేందర్, కుమార్ ,నర్సింగ్ నేత, సుందర్, పాపి రెడ్డి, బాబు,ప్రసాద్ చారి , నరసింహ చారి,కిరణ్, ఆటో బాలు, సుభద్ర, ఆండాలు, శైనాజ్, అనసూయ ,లక్ష్మి ,సత్యవతి, ఉమా ,శారద, మరీము పెద్ద ఎత్తున మహిళలు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఉప్పల్ భగాయత్ ఏఈ. కిరణ్ కుమార్ రెడ్డి



ఉప్పల్, ఆగస్టు 10( అగ్రనేత ): జిహెచ్ఎంసి రోడ్డు విస్తరణ పనులు, 33 కెవి లైన్ల మార్పుల కారణంగా ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఆపరేషన్ ఏఈ. బి. కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి ఐడిఎ అప్పాల్ నుండి 11కెవి దేవేందర్ నగర్, 11కెవి ఎల్ఎన్ నగర్, 11కెవి శిల్పారామం, 11ఎయిర్‌టెల్ మరియు 11కెవి శ్రీకృష్ణ ఫీడర్లపై, జిహెచ్ఎంసి రోడ్డు విస్తరణ పనుల కోసం 33కెవి లైన్లను మార్చడం వల్ల దేవేందర్ నగర్ కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీ, డి-మార్ట్ లేన్, టెనెక్స్ పరిశ్రమ, ఎయిర్‌టెల్ కార్యాలయం, ఐ డి ఏ ఉప్పల్ పరిసర పారిశ్రామిక ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. పారిశ్రామికవేత్తలు, విద్యుత్ వినియోగదారులు, వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లాను కలిసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 10 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :ఢిల్లీ లో పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లా ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ శనివారం మర్యాదపూర్వకంగా లిశారు. ప్రతిపక్షం తరపున పార్లమెంట్ లో తనకు మట్లాడేందుకు అధిక సమయం కేటాయించలని ఎంపీ సురేష్ షెట్కార్ స్పీకర్ కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ సురేష్ షెట్కార్ పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





ఉప్పల్, ఆగస్టు 10( అగ్రనేత ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం డాటర్ పసుమర్తి శేషు బాబు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కళాకారులూ వినాయక కౌతం, జతిస్వరం, శృంగారలహరి, గొల్లభామ ప్రవేశం, ఝనుత శబ్దం, కృష్ణం కలయ-సఖి, రామాయణ శబ్దం, శృంగారించుకొని, మండూక శబ్దం, కేదారగోరా తిల్లాన, నగుమోము మొదలైన అంశాలను మనస్విని, శ్రీవిద్య, శ్రీ లక్ష్మి, హరి పూర్ణ మానస, వేద, జ్వలిత, నిహారిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం డాక్టర్ పస-ుమర్తి శేషు బాబు, గాత్రం చంద్ర బాల , వయోలిన్ ఫణిబాల , సహకరించారు. పసుమర్తి రాజా రాజేశ్వరి మరియు డాక్టర్ వెంకట సాంబా మూర్తి ప్రదర్శించి మెప్పించారు.


# దేవరకొండ భారతి.

మా హృదయ పలకలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం,
అనురాగానికి చిరునామా నీ హృదయం
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం నడిచిన ప్రతి దారి సదాశయం చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం మీరే మాకు మార్గదర్శి ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి.. జీవన జ్యోతి గా ఆఖరి వరకు దారి చూపావు అలసి సొలసిపోయి విశ్రమించిన... మీ



పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ. నీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో మీ బంధుమిత్రులు

# పోలీస్ స్టేషన్ వచ్చిన బాధితులకు న్యాయం చేస్తారని నమ్మకం కలిగించాలి :జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్





తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు ఆయన తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా పోలీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చిన ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి అని వాటి పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ప్రజలు అప్రమత్తం ఉండేలా తగు సూచనలు చేయాలని చెప్పారు డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా చేయాలని సూచించారు తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు మొదట పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఐదు ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి .వెంకట్ రెడ్డి ,తూప్రాన్ సీఐ .రంగ కృష్ణ, ఎస్సై శివానంద%శీ% , ఎస్సై యాదగిరి , ఎ ఎస్ఐ లక్ష్మి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 10 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి శ్రావణమాసంలో మొదటి శనివారం కావడంతో ఆలయ అర్చకులు నాగేష్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలంతో అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నుదుట పసుపు కుంకుమ తిలకం దిద్ది పట్టువస్త్రాలు సమర్పించి,పలు ద్రవ్యాలు వివిధ రకాల సుగంధ పుష్పాలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి హారతి సమర్పించి నైవేద్యం నివేదన చేశారు.






# విద్యుత్ షాక్ గురై కోడె మృతి

**అగ్రనేత** ప్రతినిధిరామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలో పర్నే నర్సిరెడ్డి అనే రైతుకు చెందిన కోడె ( ఎద్దు)విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. శనివారం పొలంలో మేత మేస్తూ కోడె ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను ఆనుకుంది. దీంతో విద్యుత్ షాక్ గురై కోడే అక్కడికక్కడే మృతి చెందింది .కోడె విలువ 60 వేల వరకు ఉంటుంది. విద్యుత్ పశు సంవర్ధక శాఖ అధికారులు సంఘటనా స్థలమును సందర్శించి పంచనామా నిర్వహించారు.


# యశస్వినీ సాహితి సమితి ఆధ్వర్యంలో గ్రంథత్రయ విష్కరణ

ఆర్మూర్ ఆగస్టు 10, **అగ్రనేత** ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్,యశస్వినీ సాహితి సమితి ఆధ్వర్యంలో గ్రంథత్రయవిష్కరణ మహోత్సవ సమాహ్వానము ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఏసీ ఫంక్షన్ హాల్ నందు తేదీ 11 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని డాక్టర్ బొచ్కర్ ఓంప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు సాహిత్య పుస్తకాలను ఆవిష్కరణ ఉంటుందని పద్మ కోకిల పద్యకళావాచ స్పతి, పద్యగానకళాస్పతి, బొచ్కర్ ఓం ప్రకాష్ తెలిపారు. 1 శ్రీ యశస్విని( ప్రపంచ కవిత విపంచి) 2. తిరుపతి వెంకట కవుల నానా రాజా సందర్శనం 3. రమణీయ పద్య ప్రకాశం, పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ కె.వి రమణ చారి, రిటైర్డ్ ఐఏఎస్, విశిష్ట అతిథి డాక్టర్ తనికెళ్ళ భరణి, సినీ నటులు సభాధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, గౌరవ అతిథులు మనస చేన్నప్ప కవులు కళాకారులు సంబోధకులు వచన వాయిద్యాలతో కార్యక్రమం కొనసాగుతుందని అనంతరం భోజన సదుపాయం కల్పించామని ఓం ప్రకాష్, తెలిపారు



# ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజిగిరి :గౌతమ్ నగర్ పరిధిలోని ఐ ఎన్ నగర్ లోని సాయిబాబా దేవాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టెంపుల్ ఆర్గనైజర్ శ్రీనివాస్ సలికిటి కుమార్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్,కన్నే మల్ల నాగరాజు రామచందర్ కొమురయ్య శంకర్, బాలరాజు యాదవ్ సురేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు




# ప్రత్యేక అలంకరణలో స్వామివారు



**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజిగిరి :ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీవారికి అద్భుతగా అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు. శ్రావణమాసం మొదటి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువ జాము నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించాలని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 15 నుండి 19 వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగానిర్వహిస్తున్నామని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కార్మికులను సొంత కుటుంబల చూసుకుంటున్న శీల ఫోం కంపెనీ యాజమాన్యం

**– బిఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**

మేడ్చల్ **అగ్రనేత** :కార్మికులతో పనులు చేయించుకోవడమే కాకుండా వారిని సంతోష పరిచేందుకు శీలా ఫో కంపెనీ యాజమాన్యం కృషి చేస్తుందని బిఆర్ టియూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు. కార్మికులకు సంతోషం పంచెందుకు శీలా ఫోం యాజమాన్యం కార్మికులను రామోజి ఫిలిం సిటీ టూర్ కు తీసుకువెల్లడం జరిగింది. ఈ సందర్బంగా బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శీలా ఫోం కంపెనీ యూనియన్ ప్రెసిడెంట్ సంబు ప్రభాకర్ మాట్లాడుతూ ఏ కంపెనీ అయినా సంపాదన మీదే దృష్టి పెట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుంటారు కానీ శీలా ఫోం కంపెనీ యాజమాన్యం మాత్రం కార్మికుల శ్రమను గుర్తించడమే కాకుండా వారిని సొంత కుటుంబంల చూసుకుంటుందన్నారు. కార్మికులను సరదాగా టూర్ లకు తీసుకెల్లడం ఇంతవరకు ఏ కంపెనీలో చూడలేదన్నారు. ఇలా సొంత కుటుంబంల తమ కార్మికులను చూసుకుంటూ టూర్ లకు తీసుకెల్లడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విషయంలో శీలా ఫోం యాజమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. దీనికి సహకరించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కనీస వేతనాల సలహా మండలి మాజీ ఛైర్మన్ నారాయణ లకు ప్రత్యే ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శీల ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరజుద్దిన్, ఎం. శ్రీనాథ్, సిహెచ్. నవీన్ కుమార్, బి. నరేష్, భీమునాయుడు, స్మరన్ కుమార్, జయ్ జ్యోతి లెంక, ఏర్రైయ్య, ప్రభాకర్, శీలా ఫోం కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# దేవరకొండ భారతి కి కుటుంబ సభ్యుల శ్రద్ధాంజలి

**అగ్రనేత** న్యూస్: మా హృదయ పలకలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం, అనురాగానికి చిరునామా నీ హృదయం మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం నడిచిన ప్రతి దారి సదాశయం చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం. మీరే మాకు మార్గదర్శి ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి. జీవన జ్యోతి గా ఆఖరి వరకు దారి చూపావు అలసి సొలసిపోయి. విశ్రమించిన మీ పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ. నీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో మీ బంధుమిత్రులు




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కను అందజేసిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 10 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం చందర్ నాయక్ తండ గ్రామానికి చెందిన రాథోడ్ నారాయణ గారి ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 22,500 రూపాయల చెక్కును శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పర్లల్, లో దత్తుకురుమా, సంతోష్, దిగంబర్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా పిట్టల నాగరాజు జన్మదిన వేడుక





**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజిగిరి :పిట్టల నాగరాజు జన్మదినం సందర్భంగా ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది సుమారు 30 మంది బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు విచ్చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పిట్టల శ్రీనివాస్ బి బ్లాక్అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్ బి కే శ్రీనివాస్ జీడి, సంపత్ గౌడ్, సంతోష్ రాందాస్, బాబు, సత్యనారాయణ సత్యనారాయణ, సయ్యద్ మబ్బు, సురేష్ సింగ్, పాండురంగ చారి ధరణి కుమార్ సతీష్ లత చంద్ర కాంత్, తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు

అర్మూర్, ఆగస్టు,10 **అగ్రనేత** ప్రతినిధి లిక్కి శ్రావణ్ :పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనం లో నవనాతపురం ప్రెస్ క్లబ్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత ,భీమా వంటి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు . అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు .మొక్కలు నాటడం పర్యావరణాన్ని రక్షించుకోవడంతో పాటు మంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. మానవుని జీవన మనుగడకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటి వాటి పూర్తి బాధ్యత తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సాత్పుతే శ్రీనివాస్, టి. యు .డబ్ల్యు. ఐ .జే .యు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్థమ్ ,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ముద్రకోలా వినోద్, ప్రధాన కార్యదర్శి మహేష్ ,కోశాధికారి మహిపాల్ ,కార్యవర్గ సభ్యులు రాజేందర్, దినేష్ మాజీ అధ్యక్షుడు గంగా మోహన్ ,అమృతాల శ్రావణ్ ,చరణ్ గౌడ్ , అజీమ్ ,తమ్మి వినోద్ ,చిరంజీవి, నిషిత్ ,ముఖేష్, లిక్కీ శ్రావణ్ ,కిరణ్ ,అశోక్ ,బారడ్ గణేష్ ,బొడ్డు శ్రవణ్ ,రాజ్ కుమార్ ,మిరియాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక

**అగ్రనేత** ప్రతినిధిలినార్కట్ పల్లి మండలంలోని చిన్న నారాయణపురం లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కట్టంగూర్ కు సంబంధించిన నూతన పేరెంట్స్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. 5 వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రతి తరగతి నుండి ఇద్దరు చొప్పున మొత్తం 32 మందిని కమిటీలో తీసుకోవడం జరిగింది. అందులో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా కోక చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గా బీపంగి సుమలత, ప్రధాన కార్యదర్శి కొమ్ము యాదగిరి, సహాయ కార్యదర్శి సైదులు, కోశాధికారి పోకల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రుద్రవరం దశరథ లతోపాటు 26 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నేటి నుండి రెండు సంవత్సరాల వరకు ఈ కమిటీ పని చేస్తుంది.. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శమంతకమణి అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల కాంప్లెక్స్ లో ఉన్న పలు సమస్యల గురించి కమిటీకి విన్నవించింది. విద్యార్థుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి పాఠశాల సిబ్బందితో కలిసి పాలకవర్గ సభ్యులు పనిచేయాల్సి ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాజియా బేగం, కృష్ణవేణి ఉన్నారు.



# తూప్రాన్ మున్సిపల్ లో పేరుకే స్వచ్ఛదనం - శుభ్రం మాత్రం శూన్యం



**పట్టించుకొని మున్సిపల్ అధికారులు.**

తూప్రాన్ **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం అనే కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి 9వ తేది వరకు 5 రోజుల పాటు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో నిర్వహించాలని అధికారులకు ఆదేశించింది. ఈ క్రమంలోనే మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణం లో ఈ కార్యక్రమం కేవలం అధికారుల ఫోటోలకు మాత్రమే పరిమితమయ్యాయి . మున్సిపాలిటీ వార్డులలో పరిసరాలను శుభ్రంగా ఉంచి, చెత్తాచెదరం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తద్వారా రోగాలను నివారించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. కానీ కింది స్థాయి అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని తూప్రాన్ మున్సిపల్ 5 వార్డు లో ఎక్కడ చూసిన చెత్త దర్శనమిస్తుంది . లక్ష్మీ గార్డెన్ ముందు గత పదిహేను రోజులుగా మున్సిపల్ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని చెత్త వలన చుట్టుపక్కల ఉండే వారికి దుర్వాసన వెదజల్లుతుందని , ఈగలు దోమలు వ్యాప్తి చెంది రోగాలు పారిన పడే అవకాశం ఉందని 5వ వార్డు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి: జిల్లాఎస్పీ ఉదయ్ కుమార్




మనోహరాబాద్ **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి నవీన్ : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు ఆయన తూప్రాన్ మనోహరాబాద్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా పోలీసు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి అని వాటి పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ప్రజలు అప్రమత్తం ఉండేలా తగు సూచనలు చేయాలని చెప్పారు డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా చేయాలని సూచించారు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆయన సందర్శించారు మొదట పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఐదు ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి .వెంకట్ రెడ్డి ,తూప్రాన్ సీఐ .రంగ కృష్ణ,మనోహరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. పోస్టల్ పథకాలలో ప్రజలు వినియోగించుకోవాలని సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి త్రీ పార్టీ అన్నారు. కంది మండలం చిదురుపురం గ్రామంలో తపాల సేవల సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన పాప నుండి 60 సంవత్సరాల వారికి తపాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు గాని ఇతర సంస్థల్లో పని చేస్తున్న అటువంటి కార్మికులు గాని చిన్న వయసు నుండి 60 సంవత్సరాల వరకు తపాలా సేవలు అందిస్తామని త్రిపాటి అన్నారు. తపల ఆఫీసులో పోస్టల్ పథకాలు ఫిక్స్ డిపాజిట్, మరియు నెలవారి డిపాజిట్లు మరియు సంవత్సరానికి ఆరు నెలలకు కట్టుకునే విధంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మంచి పథకాలు పోస్టల్ పథకాలలో ప్రజలు భాగస్వాములు అవ్వాలని ఆయన కోరారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే సామెత ప్రకారం అందరం మంచిగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పోస్టల్ పథకాలలో భాగస్వాములై ఉండాలని ఆయన తెలిపారు. పుట్టినప్పుడు నుండి



నెలసరి గాని సంవత్సరానికి గాని తపాలా సేవలు ఉపయోగించుకుంటే వారికి జీవితంలో భవిష్యత్తు బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహ గౌడ్, ఎంపీటీసీ రఘు పాల్గొన్నారు.

# కార్మికులను సొంత కుటుంబల చూసుకుంటున్న శీల ఫోం కంపెనీ యాజమాన్యం

– బిఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్

మేడ్చల్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి శివకుమార్ :కార్మికులతో పనులు చేయించుకోవడమే కాకుండా వారిని సంతోష పరిచేందుకు శీలా ఫో కంపెనీ యాజమాన్యం కృషి చేస్తుందని బిఆర్ టియూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు. కార్మికులకు సంతోషం పంచెందుకు శీలా ఫోం యాజమాన్యం కార్మికులను రామోజి ఫిలిం సిటీ టూర్ కు తీసుకువెల్లడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శీలా ఫోం కంపెనీ యూనియన్ ప్రెసిడెంట్ సంబు ప్రభాకర్ మాట్లాడుతూ ఏ కంపెనీ అయినా సంపాదన మీదే దృష్టి పెట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుంటారు కానీ శీలా ఫోం కంపెనీ యాజమాన్యం మాత్రం కార్మికుల శ్రమను గుర్తించడమే కాకుండా వారిని సొంత కుటుంబంల చూసుకుంటుందన్నారు. కార్మికులను సరదాగా టూర్ లకు తీసుకెల్లడం ఇంతవరకు ఏ కంపెనీలో చూడలేదన్నారు. ఇలా సొంత కుటుంబంల తమ కార్మికులను చూసుకుంటూ టూర్ లకు తీసుకెల్లడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విషయంలో శీలా ఫోం యాజమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. దీనికి సహకరించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కనీస వేతనాల సలహా మండలి మాజీ ఛైర్మన్ నారాయణ లకు ప్రత్యే ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శీల ఫోం



ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరజుద్దిన్, ఎం. శ్రీనాథ్, సిహెచ్. నవీన్ కుమార్, బి. నరేష్, భీమునాయుడు, స్మరన్ కుమార్, జయ్ జ్యోతి లెంక, ఏర్రైయ్య, ప్రభాకర్, శీలా ఫోం కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల ఆలయంలో చోరీ.



అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయంలో మండపానికి ఉన్న గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు.మండపంలో ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు.ఆలయానికి కొంత దూరంలో ఉన్న చెట్ల పొదల వద్దకి తీసుకువెల్లి రెండు హుండీల తాళాలు పగుల గొట్టి వాటిల్లో ఉన్న రూ.3వేలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.క్లూస్ టీం సభ్యులు వచ్చి ఆధారాలు సేకరించారు.ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ రాష్ట్రాల ప్రముఖ కాంగ్రెస్ నాయకులను భేటీ అయిన- బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.




సదాశివపేట అగ్రనేత న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో న్యూఢిల్లీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో భేటీ అయిన బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ విజయవంతంగా పనులను ముగించుకొని తెలంగాణ రాష్ట్రానికి చేరుకున్నారు. విజయవంతంగా ముగించుకున్న పనులలో భాగసా-వ్యములు అయినా అఖిల భారతీయ ఆదివాసి వికాస్ పరిషత్ ప్రెసిడెంట్ రామ్ చరణ్ గారు, ప్రముఖ సీనియర్ రాజకీయ నేత తెలంగాణ హైకోర్టు న్యాయవాది సంతోష్ కుమార్ గౌడ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ సాయ గౌడ్, మెదక్ టి.ఎం.ఆర్ పి.ఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖ రాజకీయ నేతలు పాల్గొన్నారు.

# అయ్యే టి హెచ్ లో 18 నా ఫ్యూచర్ ఇన్వెంటర్స్ ఫెయిర్.

సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలోని కంది మండలం కేంద్రంలో ఉన్నటువంటి ఐఐటి హెచ్ లో 18న ఫ్యూచర్ ఇన్వెంటరీ ఫెయిర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐఐటిహెచ్ అధికారులు శనివారం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ఎనిమిదవ తరగతి నుంచి, పదవ తరగతి చదివే విద్యార్థులు పలు సాంకేతిక పురోగతి, మరియు సృజనాత్మకత వనరుల వంటి, విభిన్నమైన ప్రాజెక్టులను, సరికొత్త ఆలోచనలతో కూడిన ఆవిష్కరణలు 18 వ తారీఖున ఇన్వెంటర్స్ ఫెయిర్ లో చూపించాలని తెలిపారు. విద్యార్థులతో ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వారి యొక్క సృజనాత్మకతను ప్రతి మండల కేంద్రం నుంచి ప్రతి స్కూల్ నుండి విద్యార్థులు వారి యొక్క ఆలోచన విధానాలకు తగినట్లుగా ప్రైవేటు పాఠశాల గాని గవర్నమెంట్ పాఠశాల గాని ఎవరైనా 18వ తారీకు వరకు వారి యొక్క పురోగతి వారి యొక్క ఆలోచన విధానాన్ని తెలిపేందుకు రావాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి ఫ్యూచర్ ఇన్వెంటర్స్ ఫెయిర్ చేయడం అనేది ప్రతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఐఐటి




హెచ్ఐవి లో ఉన్నటువంటి సంస్థను ప్రాజెక్టును తీసుకొని వారి యొక్క ఆలోచన విధానాలను ప్రదర్శించి ఈ కార్యక్రమానికి రావాలని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో కూడిన ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం యుటిఎఫ్

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జెండాను శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి బడిలోనూ విద్యార్థులకు మార్గదర్శకంగా పాఠాలు చెప్పాలని ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు స్కూలు పనివేళల్లో పనిచేయాలని ఆయన తెలిపారు. సంతోష్ ప్రయోజనాల కోసం స్కూలు పనివేళల్లో సంతపని విధానం పెట్టుకోవద్దని ఆయన తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని చూసినట్లయితే ప్రైవేటు విద్యారంగంతో పోటీపడి మరీ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఆ యొక్క టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర




కార్యదర్శి జ్ఞాన మంజరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

# మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతలక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్



శంకర్పల్లి అగ్రనేత న్యూస్:శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం విశ్వహిందూ సంక్షేమ పరిషత్ నేషనల్ జనరల్ సెక్రెటరీ అనంత్ లక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువు ఆలయాలను తప్పకుండా సందర్శించాలన్నారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వారు అన్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డిలు వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైకుంఠపురం లో పల్లకి సేవ



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంటపురం దేవాలయంలో శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలతో సుదర్శన నరసింహ హోమం కార్యక్రమాన్ని జరిపించారు. దేవాలయ పురవీధుల మీదుగా వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పురమిధుల మీదగా వెంకటేశ్వర స్వామిని జై శ్రీమన్నారాయణ అంటూ అంటూ పెద్ద ఎత్తున నామస్మం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి పల్లకి సేవా కార్యక్రమానికి ఆలయ అర్చకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి శనివారం ఉన్నందున భక్తులు స్వామి వారికి పెద్ద ఎత్తున హోమాన్ని కార్యక్రమాన్ని జరిపించారు. తదనంతరం వచ్చినటువంటి భక్తులకు వైకుంఠపురం లో అన్నదాన ప్రసాదం తీర్థాలు తీసుకొని వెళ్లాలని ఆలయ అర్చకులు తెలిపారు.

# రోడ్లపై చెత్త వేసిన వారికి 20, వేలజరిమానా



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని ట్రైన్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ సేవన్, శనివారం ఉదయం పర్యటించారు. రోడ్లపై చెత్త వేసిన ఆరుగురికి 20వేల వరకు జరిమానా విధించారు. మరొకసారి రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణ ప్రజలకు ట్రైనీ కలెక్టర్ మనోజ్ తెలియజేయునది ఏమనగా ప్రతి గల్లీకి ప్రతి వాడకు ప్రతి చోటకు మున్సిపల్ బండ్లు వస్తున్నాయి కాబట్టి మున్సిపల్ బల్లలో చెత్త వేయాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త బండ్లలో వేయాలని సూచించారు. కమిషనర్ ప్రసాద్ చవాన్ మాట్లాడుతూ రోడ్డు ఇరుపక్కల గాని గల్లీలలో పక్కల గాని చెత్తలు వేయరాదని వేసిన వారికి 20 వేల జరిమానా విధించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి గల్లీకి మున్సిపల్ బండ్లు వస్తున్నాయి కాబట్టి మున్సిపల్ బల్లలో చెత్త వేయాలని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఎక్కడ పారేసిన వారికి జుర్మాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఇంతియాజ్ అహ్మద్, సానిటరీ ఇన్స్పెక్టర్ సైదులు, హెల్త్ అసిస్టెంట్ విజయబాబు పాల్గొన్నారు.

# మేడ్చల్ అరవైశ్య సంగం అధ్యక్ష బరిలో

# రెబెల్లి శ్రీనివాస్ గుప్త

## -శ్రీనివాసు మాత్రమే సరియైన నాయకుడన్నా ఆర్య వైశ్య సభ్యులు




అగ్రనేత న్యూస్,మేడ్చల్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అధికారిగా గౌరవనీయులు శ్రీ చింతల



రవికుమార్ గుప్త గారిని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నియమించడం జరిగింది కావున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని 14 మండలాలు మరియు బస్తీల సంఘాల వారి సహాయ సహకారాలతో నేను రేబెల్లి శ్రీనివాస్ గుప్త అనే నేను అధ్యక్షులుగా పోటీ చేయదలచుకున్నాను కావున జిల్లాలోని ఆర్యవైశ్య సభ్యులతో సమావేశము చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త గారు విచ్చేసినారు మా ఆహ్వానం మన్నించి విచ్చేసిన సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి దారం సతీష్ గుప్తా కార్యనిర్వాక కార్యదర్శి బచ్చు ప్రమోద్ గుప్తా పొలిటికల్ చైర్మన్ కటకం శేఖర్ గుప్తా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త గారు వ్యవస్థాపక మెంబర్షిప్ కమిటీ చైర్మన్ దారం వెంకటేశం గుప్త కాప్రా మండల్ అధ్యక్షులు రేణిగుంట బాల మహేష్ గుప్తా షామీర్పేట్ మండల్ అధ్యక్షులు కొవ్వూరు విశ్వేశ్వర్ గుప్తా మేడ్చల్ మండల్



అధ్యక్షులు కొమురవెల్లి బద్రీనాథ్ గుప్తా అల్వాల్ మండల అధ్యక్షులు మంచాల రవీందర్ గుప్తా వివిధ మండల బస్తీల సంఘ సభ్యులు పాల్గొన్నారు

# పెండింగ్ సమస్యలను పరిష్కరించండి



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలోని విద్యాధికారి కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను కలిసి వివరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ టీచర్లకు బదిలీల విషయంలో గాని బెనిఫిట్స్ విషయంలో గానీ బిఏ విషయంలో గానీ ఔకత్వకలు ఉన్నందున మా యొక్క సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్, జిల్లా అధ్యక్షుడు దత్తాద్రి, ప్రధాన కార్యదర్శి అడిగోప్ప, నాయకులు బసవరాజు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co